# వెంటాడిన తల

రచయిత:

తోలేటి గంగాధరము, ఎం., ఎ.

రాత్రిపదకొండుదాటింది. రోజూకంటె ఈ వేళప్పోస్ ఎక్కువైంది. క్లబ్బునుంచిబసకు వస్తున్నాను. మోటారును ఎట్లానడుపుతున్నానో నాకే తెలియలేదు. ఇంటివద్ద నాభార్య ఇద్దరుబిడ్డలూ నారాకకోరకు ఎదురుచూస్తువుంటారు. కమాండర్ ఇన్ ఛీఫ్‌రోడ్డుమీదుగా పాంథియన్‌రోడ్డుకువచ్చి అక్కడనుంచి పోలీసుకమీషనర్ ఆఫీసురోడ్డుమీదుగా పూనమల్లి హైరోడ్డుకు పోవాలి.

రాత్రిపూట. రోడ్లునిర్జనంగా వుంటాయి. తప్పతాగడంచేత ఒళ్లు తెలియనిస్థితిలోవున్నా ఎట్లాగోకారు నడుపుకునిపోగలననే ధైర్యం నాకుకలిగింది. కాని పాంథియన్‌రోడ్డు మలుపుతిరుగుతూవుండగా అల్లంతదూరాన్ని ఒక బాలిక నాకారుకు ఎదురుగుండారావడం స్పష్టంగా కనిపించింది. ఇంతలోకారు ఆమెకు సూటిగా ఎదురుగాపోయింది. నాచేతులు బ్రేకులమీదవ్రాలాయి. అయినాకారు ఆగలేదు. ఆమెనుపడగొట్టి ఆమెమీదుగా నాకారు పోయింది.

వెనక్కుతిరిగిచూశాను. రోడ్డుకుఅడ్డంగా బాలికపడివుంది. ఎలక్ట్రిక్ దీపాలవల్ల పట్టపగటివెలుగులావున్న అచట ఆబాలికనోటివెంట నెత్తురుగ్రక్కుతూవుంది.

గుండె దడదడలాడ్డానికి ప్రారంభించింది. ఆస్థలాన్నుంచి తప్పించుకుపోవలనే తీవ్రకాంక్ష తప్పఅప్పట్లోనాకు మరోకోరిక ఏమన్నీ లేదు. కారు మున పటికంటె వేగంగా పోయింది.

ఇంటిగుమ్మంముందు కారునిలిచేవరకు నా చేయిబ్రేక్కులమీదపోలేదు. వర్ణనాతీతమైన బాధతో కొట్టుమిట్లాడుతున్నాను. అనేకమైనప్రమాదాలు తప్పినట్లుగావుంది. నా చూపు నిదానంగాలేదు. ఆపాదమస్తకం కంపించిపోతూవున్నాను. కారులో రెండుసారులు విశారంపెట్టి షోకులువెళ్లాయి.

ఇంటికిచేరేసరికి నేనుమిక్కిలి బలహీనుణ్ణి అయాను. ఎదురుగావచ్చి స్వాగతమిచ్చిన నా భార్యతో నాకు చాలాతలనొప్పిగావున్నదని చెప్పినాను. ఆమెనావైపు తేరిపారిచూశింది. కాని ఏమీఅనలేదు. ఆమెచూపులవల్ల ఆమె నాసంగతిఅంతా గ్రహించిందని నేను అనుమానపడ్డాను. కాని నిజానికి నేను ఇప్పుడు చేసినపని ఆమెకుఎట్లా తెలుస్తుంది!

మేడమీదకు వెళ్లినాను. పక్కమీదపడుకుని నిద్రపోడానికి ప్రయత్నించినాను. కాని నిద్రపట్టలేదు. మనస్సులో ఏదోవ్యాకులం. నేను పెళ్లాం, బిడ్డలుకలవాడిని, వారినిపోషింపవలసినబాధ్యత నామీదవుంది, కాబట్టి ఇపుడు జరిగిన ప్రమాదంవల్ల పోలీసు[illegible]రాకుండా తప్పించుకురావడం న్యాయసమ్మతమే అని

నామనస్సుకు నేనే సమాధానం చెప్పుకున్నాను.

ఇప్పుడు జరిగిందంతా ఒకస్వప్నమనీ, స్వప్నాన్నిలాగే దీనికూడా మరిచిపోవాలని అనుకున్నాను.

ఇది స్వప్నమా? దీన్నిమరిచిపోవడమా?

ఎంత అసంభవవిషయం? ఇట్టిదారుణసంఘటనాన్ని మరిచిపోగలనా?

ఆ చిన్నారిబాలిక — కారుకిందపడినలిగిన ఆదృశ్యంపక్షీఘడియలు నన్ను వేధింపదొడగినది. మేలుకుని ఉండగానూ, ద్రనిపోతుండగానూ ఇదేగోడవ.

ఆచిన్నారిబాలిక ఎల్లవేళలందునూ నన్ను వెన్నంటుతూనేవుంది. మరునాటిఉదయాన్ని స్నానపుగదిలోవుండి క్షౌరంచేసుకుంటూవున్నాను. కళ్లుమసకలు కమ్మిమబ్బుపట్టినది.

ఇంతలో ఎదురుగుండా ఒకదృశ్యంకనిపించినది. అది ఆబాలికతల. ఆతల తలక్రిందులుగావుంది. నోరుతెరుచుకునివుంది. కళ్లు మూతలుపడి వున్నాయి. మృత్యులక్షణములు ఇట్టివేకదా!

భయకంపితుడనై రెండుచేతులతో రెండుకళ్లుమూసుకుని పో, పో అని అరిచాను.

ఆతల కనిపించడం మానివేసింది. స్నానానికి కూర్చున్నాను. నాతల తిరుగుచున్నట్లు అనిపించింది. కొన్నినిమిషాలవరకు కదలలేక పోయినాను.

అసాయంత్రం ఆదృశ్యంతిరిగి కనిపించింది. బాధతోను, భయంతోనో మరిఒకసారికేకలుపెట్టినాను.

తరువాతిదినాల్లోని నాబాధ, భయము అంతుపట్టరానిది. ఆబాలికతల కనిపించకుండా వున్నరోజు ఒకటికూడాలేదు. ఒక్కొక్కనాడు నాలుగేసిసారులు కనిపించేది. ఎప్పుడుకనిపిస్తుందో అని అస్తమానూభయంగానేవుండేది. ప్రతిరెప్పపాటుకాలం ఒకగంటలాగ, ప్రతిగంట ఒకరోజులాగ, ప్రతిరోజు ఒక సంవత్సరంలాగ కనిపించే. తిండిలేదు.

వారం అయేసరికి ఈస్థితి దుర్భరమైంది. స్థితిమారితే కాని లాభంలేదని తోచింది. ఇక ఆబాలిక సంగతి తెలిసికొంటే కాని నా ధాతువులు ధాతువుల్లో వుండేటట్లు కనిపించలేదు. ఆబాలిక బ్రతికివుందో, చనిపోయిందో తెలిసికుంటేకాని నాకు పిచ్చిఎత్తేటట్లు కనిపించింది.

మరునాడు అప్రదేశానికి వెళ్లాను. ఎందరినో ప్రశ్నించినాను. ఎవరుకాని ఏమీచెప్పలేకపోయినారు. అప్రదేశం పోలీసుకమీషనరు ఆఫీసుకు అత్యంత సమీపంలోది అయినా ఎవరుకాని ఆ ప్రమాదాన్నిగూర్చి ఏమీ చెప్పలేక పోయినారు.

చాలాసేపు విచారణచేశాను. ఏమీ ఆచోకీ దొరకలేదు. పోలీసుస్టేషనుకు వెళ్ళి సంగతి వెల్లడిస్తే తప్ప ఆబాలికసంగతి నాకు తెలియదనితోచింది.

తోడనే పోలీసుస్టేషనుకు వెళ్ళేను. సంగతి అంతా వారికి నివేదించేను. వారునన్ను స్టేషనులో ఉంచివేసినారు. నాభార్యకు టెలిఫోనులో ఈసంగతి చెప్పడానికిమాత్రం వారు అంగీకరించినారు.

టెలిఫోనువార్త అందుకోగానే నా భార్య స్టేషనుకువచ్చింది. ఆమె శాంతచిత్తురాలయ్యేవున్నది కాని ఏవిధమైనగజిబిజికాని

పొందలేదు.

'ఈసంగతిమీరు నాకు ఈ వరకే చెప్పి ఉండవలసింది. ఏదో ప్రమాదము జరిగినదని నేను అనుమానించితిని. మీరింతకాలమూ ఈసంగతిని మీలో నేజీర్ణం చేసికోడానికి ప్రయత్నించి విఫలులయ్యారు; అనిమాత్రం ఆమెఅన్నది.

పోలీసుకస్టడీలో నేను ఉంచబడిన కొద్ది గంటలకు సార్జెంటు నావద్దకువచ్చి ఆబాలిక సంగతి చెప్పినాడు:

'నీకారుక్రింద పడినబాలికపేరు చంపక వల్లి. ఆమె ఏడేండ్లపిల్ల. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలోవుంది. వెన్నెముకకు గాఢమైన దెబ్బతగిలింది. ఆవంకర ఆమెకు అజన్మం వుండేదే.'

మరునాడుఉదయం నాభార్య నాస్నేహితు డగు ఎడ్వకేటును వెంటబెట్టుకుని వచ్చింది. నాభార్య పాలిపోయివుంది. కాని ఆమెము ఖంమీద ఆమెదృఢనిశ్చయం తాండవిస్తూ వుంది.

'అంతాసవ్యంగానే జరుగుతుంది. మీరు ఏమీకంగారుపడవద్దు' అని ఆమెఅంది.

ఒకగంటలో అడ్వకేటు బెయిలుమీద నన్ను విడుదలచేయించినాడు. ఆసుప్రతిలో ఆబాలిక ఎట్లున్నదో చూసిరావలసినదిగ నా భార్యను పంపినాను.

ఇంటికి ఆమె చాలాప్రొద్దుపోయివచ్చింది. ఆబాలికకు తగిలినదెబ్బ చాలాప్రమాదకర మైందనీ దానికి ప్రత్యేకం ఆపరేషను అవసర మని డాక్టరు చెప్పినాడనీ ఆమెచెప్పింది. ఆప రేషనుఖర్చులకు కావలిసినడబ్బు తానుఇస్తా ననికూడా చెప్పినానని ఆమెఅంది. ఆసు పత్రిలో ఉన్నంతకాలం ఆమెకుఅయ్యేఖర్చు యావత్తూ తానుభరిస్తాననికూడా తాను వాగ్దానంచేసినట్లు ఆమెచెప్పింది.

'నీవు ఎవరోవారికి తెలిసిందా?' అని నేను అడిగేను.

'నేను చెప్పేను.' అని ఆమెఅంది.

'నన్నుగురించి వాళ్లుఏమనుకుంటున్నారో?' అని తిరిగినేను ప్రశ్నించాను.

'వాళ్లు మిమ్మల్నిగురించి నీచంగాకాని చెడుగాకాని అనుకోటంలేదు' అని అమె అంది. అంటూనే మొగంచాటుగా తిప్పు కుంది. దీన్నిబట్టి ఈ విషయంలో అబద్ధమే ఆడుతోందని నాకు తోచింది.

వారంరోజులతరువాత చంపకవల్లికి ఆప రేషన్ చేశినారు. ఆవేళ నాభార్య ఆసుపత్రికి వెళ్లింది.

ఆమె ఆసుపత్రికి వెళ్ళేపూర్వం ఆపరేషను అవడంతోటే మీకు ఫోనుచేస్తాను అనిఅంది ఆమె.

'వద్దు. ఫోనుచేయవద్దు. నేనుఇక్కడ వుండను. గంగాధరేశ్వరుని గుడిలోవుంటాను. ఆపరేషను అవడంతోటే నువ్వునేరుగా అక్క డికేరా' అన్నాను.

గంగాధరేశ్వరుని గుడికివెళ్లాను. ప్రార్థ నలో మునిగిపోయాను. నాభుజంమీద నా భార్యచేతుల్తోతట్టేవరకు నేను ధ్యానసమా ధిలో వుండిపోయాను.

స్పర్శఅందుకొని ధ్యానసమాధిలోవుండి మేలుకొని వెనక్కితిరిగిచూచేను. నాభార్య. ఆమెకళ్లల్లో నీటిచుక్కలు తరళిస్తూవున్నవి.

కాని ఆమె పెదవులు మందహాసాన్ని వెలువరిస్తూవున్నవి.

'ఆమె సురక్షితంగావుంది. ఆపరేషన్ జయప్రదంగాఅయింది. కొద్దిరోజుల్లో ఆమె వెనుకటి బాలిక అవుతుంది.' అని ఆమె అంది.

నాకు ఎందుచేతనో ఉబ్బెత్తుగా పుట్టెడు దుఃఖంవచ్చింది. చిన్నపిల్లవాడిమాదిరిగా స్వామి సన్నిధానమందు ఎలుగెత్తి ఏడ్చాను.

కొన్నివారాల తరువాత నాకేసు విచారణఅయింది. నాతప్పిదంనేనే ఒప్పుకున్నందుకు, నాకింతవరకు ఎట్టి చెడు రికార్డులేనందుకు, బాలికకు ఆసుపత్రిలో అయినఖర్చు నేను భరించినందుకు ప్రీతుడై మేజిస్ట్రేటు నాశిక్ష తగ్గించినాడు. నాకుగల మోటారు డ్రైవరు లైసెన్సును కొద్దికాలం సస్పెండు చేశినాడు.

ఇప్పుడు నేను యథారీతిని మోటారు నడుపుతున్నాను, క్లబ్బుకి పోతున్నాను.

కాని ఆనాడు ప్రమాదంజరిగిన ఆరోడ్డు వెంట పోతూన్నప్పుడల్లా ఆబాలిక, ఆమెను కరుణించిన గంగాధరస్వామి నా మనోవీధిని పొడగడుతూవుంటారు,

